క్లుప్తంగా

పీహెచ్‌సీ తనిఖీ



పెర్కిట్: జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా శిశువులకు టీకాలు అందేలా చూడాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గిరిబాబు వైద్య సిబ్బందికి సూచించారు. ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ పీహెచ్‌సీని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కార్యకర్త విజయ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

క్రీడల్లో విద్యార్థినుల ప్రతిభ

పెర్కిట్: ఆర్మూర్ మండలం చేపూర్‌లో ఇటీవల నిర్వహించిన అర్బన్ అంతర పాఠశాల క్రీడా పోటీల్లో పెర్కిట్ కేజీబీవీ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఇన్‌చార్జి ప్రత్యేక అధికారి జి నవనీత బుధవారం తెలిపారు. పాఠశాలలో విద్యార్థినిలను అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ వీణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో నందిపేట విద్యార్థిని..



నందిపేట్: మండల కేంద్రంలోని నియో లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన శ్రీవర్ధిని చిన్న జీయర్ స్వామిజీ ఆధ్వర్యంలో శ్రీ ప్రజ్ఞ వికాస్ నిర్వహించిన రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో ప్రథమ బహుమతి సాధించింది. ఆరో తరగతి చదువుతున్న శ్రీవర్ధినిని పాఠశాల కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపాల్ రవి కిరణ్, అఖిల అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



ఆర్మూర్‌టౌన్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. మున్సిపల్ పరిధిలోని డంపింగ్‌యార్డులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. సానిటరీ ఎస్సై గజనాంద్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశస్త యాప్‌పై అవగాహన



కమ్మర్‌పల్లి: పాఠశాలల్లోని వైకల్యం గల విద్యార్థుల వివరాలను ప్రశస్త అనే ప్రభుత్వ యాప్‌లో పొందుపరచాలని ఎంఈవో ఆంధ్రయ్య పేర్కొన్నారు. బుధవారం కమ్మర్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రశస్త యాప్‌పై మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు యాప్‌ను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని వివరాలను పొందుపరచాలని సూచించారు.

ఓటరు ప్రక్రియ పూర్తి చేయాలి

రుద్రూర్: ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని పొతంగల్ తహసీల్దార్ మల్లయ్య సూచించారు. మండలంలోని తహసీల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పని సరిగా ప్రతి ఇంటిని సందర్శించాలన్నారు. సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

బాల్కొండ: పసుపు పంటను రక్షించుకోవడం కోసం సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి రుద్రవినాయక్, పసుపు పరిశోధన శాస్త్రవేత్త మహేందర్ సూచించారు. మండలంలోని గుమ్మిర్యాల్‌లో పసుపు పంటను బుధవారం పరిశీలించారు. మాజీ సర్పంచ్ సోమ పెద్ద రాజారెడ్డి, ఏఈవో సాయి సచిన్, రైతులు బద్దం మోహన్, గడ్డం రవి, ఏలేటి రాజారెడ్డి, నోముల రాజారెడ్డి, ముక్కెర దేవన్న, చిన్న సంజీవ్, గోపిడి నవీన్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



డొంకేశ్వర్: లిఫ్టు ఇరిగేషన్ కెనాల్‌కు పైప్‌లైన్ మంజూరు చేయాలని కోరుతూ డొంకేశ్వర్ లిఫ్టు కమిటీ సభ్యులు బుధవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులకు ఫోన్‌లో మాట్లాడి ఎస్టిమేషన్ వేయాలని సూచించారు. లిఫ్టు చైర్మన్ బార్ల నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశరం భూమేశ్‌రెడ్డి, లిఫ్టు డైరెక్టర్లు, గంగారెడ్డి, లింగన్న, గంగారాం తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు..

రుద్రూర్: రెవెన్యూ శాఖలో కొనసాగుతున్న 61 ఏళ్లు దాటిన వీఆర్‌ఏ వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలని పొతంగల్ తహసీల్దార్ మల్లయ్యకు వీఆర్‌ఏ సంఘం సభ్యులు బుధవారం వినతిపత్రం అందజేశారు. వీఆర్‌ఏ సంఘం మండల అధ్యక్షుడు పి నర్సింలు, హన్మంతు, ఎస్‌కే మహబూబ్, పీరయ్య, పోశెట్టి, షేక్ అహ్మద్, వీరేశం, అక్బర్ పాల్గొన్నారు.

నడక నరకప్రాయం

- వేంపల్లి-రెంజర్ల రోడ్డులో నడవలేని పరిస్థితి
- కంకర వేసి వదిలేసిన కాంట్రాక్టర్
- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



కంకర వేసి వదిలేసిన రోడ్డు

బాల్కొండ: మండలంలోని వన్నెల్(బి) నుంచి ముప్కాల్ మండలం వేంపల్లి- రెంజర్ల లింకు రోడ్డు కలుపుతూ నిర్మించే రోడ్డు పూర్తికాక ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి ఏడాది గడిచినా తారు వేయలేదు. దీంతో రోడ్డుపై వేసిన కంకరతో నడక నరకప్రాయంగా మారుతోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు రోడ్డు పనులు చేపట్టేందుకు గత ప్రభుత్వం కోటి రూపాయల నిధులను మంజూరు చేసింది. గత ఏడాది సెప్టెంబర్‌లో రోడ్డు పనులకు శంకు స్థాపన చేసి పనులు ప్రారంభించారు. కంకర వేశారు కానీ తారు వేయలేదు. ఈ రోడ్డు గుండా అధికంగా రైతులు ప్రయాణిస్తారు. రోడ్డు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి రోడ్డు పనులను చేపట్టాలని రైతులు, వాహనదారులు కోరుతున్నారు.

బాల్కొండ మండల పరిధిలోనూ..

గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు హడావుడిగా మండల పరిధిలోనే అనేక రోడ్ల నిర్మాణాల కోసం గత ప్రభుత్వంలోని పాలకులు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక వాటి గురించి పట్టించుకోలేదు. మండలంలోని బోదేపల్లి చౌరస్తా నుంచి గ్రామం వరకు, బాల్కొండ మండల కేంద్రం నుంచి కిసాన్‌నగర్ వరకు, కిసాన్‌నగర్ దుబ్బా నుంచి నాగాపూర్ శివారు వరకు ఇలా అనేక రోడ్లు కంకర వేసి వదిలేశారు.

అధికారులు పనులు చేపడతామని చెబుతున్నారే కానీ చేతల్లో చూయించడం లేదంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికార యంత్రాంగం రోడ్ల నిర్మాణ పనులపై దృష్టి సారించి వాహనదారులు, ప్రజల ఇబ్బందులను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇబ్బందిగా ఉంది

రోడ్డు వేస్తామని కంకర వేసి వదిలేశారు. ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకు తారు వేయలేదు. అసలు వేస్తారన్న నమ్మకం కూడా లేదు. కంకర రోడ్డుపై వెళ్లాలంటే నరకం కనిపిస్తోంది. వెంటనే తారు వేసి రోడ్డు పనులను పూర్తి చేయాలి.

– దేవేందర్, రైతు, వన్నెల్(బి)

ఘనంగా పండిత్ దీన్ దయాళ్ జయంతి



ఆర్మూర్‌లో నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

ఆర్మూర్/ పెర్కిట్/ రుద్రూర్/ వేల్పూర్: ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..భారతీయ జన సంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్న వారి నోళ్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహనీయుడని కొనియాడారు. ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల, పాఠశాలలో బుధవారం ఆర్‌ఎస్‌ఎస్ మాజీ అధ్యక్షుడు పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రుద్రూర్ మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని బీజేపీ నాయకులు నిర్వహించారు. వేల్పూర్ పీహెచ్‌సీలో బీజేపీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

సకాలంలో యాజమాన్య పద్ధతులను పాటించాలి



పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

బాల్కొండ: పంటల్లో చీడ, పీడల నివారణకు రైతులు సకాలంలో యాజమాన్య పద్ధతులను పాటించాలని జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ అన్నారు. బాల్కొండ మండలం బోదేపల్లిలో పంటలను బుధవారం పరిశీలించారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పులతో వరి పంటల్లో అధికంగా చీడ పీడలు వ్యాపిస్తున్నాయన్నారు. రైతులు సకాలంలో స్పందించి పంటలల్లో సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి బద్దం లావణ్య, ఏఈవో నిహారిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

పెర్కిట్: వర్షాకాల సీజన్‌లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్ సొసైటీల కార్యదర్శులకు సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, చేపూర్, గోవింద్‌పేట్, మంథని సొసైటీలను బుధవారం పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ, సొసైటీ కార్యదర్శులు ఉన్నారు.

సకాలంలో రుణాలు అందించాలి



బాల్కొండ: మహిళా సమాఖ్యలకు సకాలంలో రుణాలు అందించాలని డీఆర్‌డీవో సాయాగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో ఆర్మూర్, బాల్కొండ, నందిపేట్, ముప్కాల్, మెండోరా, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, వేల్పూర్, భీంగల్ మండలాల సెర్ప్ సీసీలకు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్త్రీనిధి, బ్యాంకు లింకేజీల ద్వారా మహిళలకు రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రుణాల రికవరీ కూడా అంతే స్థాయిలో ఉండాలన్నారు. విధుల్లో ఎవరూ నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



డొంకేశ్వర్: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని బీబీజీ బంగారు తల్లి సంస్థ ప్రతినిధులు సూచించారు. బుధవారం డొంకేశ్వర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. లక్ష్యాలను చేరుకునే క్రమంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా ఎదుర్కోవాలన్నారు. నవనీత, అన్నపూర్ణ, హెచ్‌ఎం సురేశ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగాపూర్‌లో సినిమా షూటింగ్



బాల్కొండ: మండలంలోని నాగాపూర్‌లో 'గ్యాంగ్ ఆఫ్ గోపాల్‌పేట్' అనే సినిమా చిత్రం షూటింగ్‌ను చిత్ర బృందం బుధవారం నిర్వహించింది. రీల్ రియల్ మూవీ క్రియేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ నేపథ్యం కలిగిన సన్నివేశాలను చిత్రీకరించారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ వెంబడి, ప్రాజెక్ట్ ఆనకట్టపై చిత్ర సన్నివేశాలను చిత్రీకరిస్తామని తెలిపారు. చిత్రం కథనాయకుడు, నాయకిలతో గ్రామస్తులు సెల్ఫీలు తీసుకున్నారు.

నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం

బాల్కొండ: మెండోరా మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరిన గ్రామీణ పశు వైద్యశాల భవన నిర్మాణానికి నూతన ప్రతిపాదనలు పంపుతామని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జనార్ధన చారి అన్నారు. బుధవారం ఆయన శిథిలావస్థకు చేరిన భవనాన్ని పరిశీలించారు. భవన మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ. రెండు లక్షల నిధులను మంజూరు చేసిందన్నారు. కానీ మరమ్మతుల కంటే నూతన భవనం నిర్మించడమే మేలు అనే అభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరలోనే పంచాయతీ రాజ్ అధికారులతో కలిసి భవనాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. ఆయన వెంట వెటర్నరీ వైద్యుడు గౌతం రాజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆర్మూర్‌లో వర్షం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలో బుధవారం సాయంత్రం వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పట్టణంలోని పలు అంతర్గత రోడ్లపై నీరు నిలవడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లపై నీరు నిలువ లేకుండా ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి రేషన్ డీలర్ల ఎంపిక పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



బోధన్: ప్రభుత్వ చౌక ధరల దుకాణాల డీలర్ల ఖాళీ స్థానాలు భర్తీ చేసేందుకు నిర్వహిస్తున్న ఎంపిక పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తెలిపారు. బుధవారం తన కార్యాలయ చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఖాళీగా 18 రేషన్ డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయగా 277 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో వివిధ కారణాలతో 47 తిరస్కరించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులకు గురువారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు పరీక్ష ఉంటుందన్నారు. అ భ్యర్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రానికి కోరుకోవా లని సూచించారు. ఎవరినా హాల్ టికెట్ అందని వారు ఉంటే పరీక్షా కేంద్రంలో పొందవచ్చన్నారు. సబ్ కలెక్టర్ ఆఫీసు ఏవో వెంకటేశ్, తహసీల్దార్ విఠల్ పాల్గొన్నారు.

వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించండి

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డిని కోరిన విద్యార్థులు



అల్పాహారాన్ని తిని పరీక్షిస్తున్న ఎమ్మెల్యే

నందిపేట: ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డిని కోరారు. నందిపేట మండలం కుద్వాన్‌పూర్‌లోని ఎస్సీ, బీసీ వసతి గృహాలతో పాటు ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులతో పాటు కలిసి అల్పాహారం తిన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట అధికారులు, హెచ్‌ఎంలు ఉన్నారు.

పాఠశాలల్లో దంత వైద్య పరీక్షలు



ఆర్మూర్‌లో దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆర్మూర్/బోధన్‌టౌన్: ఆర్మూర్, బోధన్ నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో లయన్స్ క్లబ్ సభ్యులు బుధవారం ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, పెర్కిట్‌లో ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ అధ్యక్షుడు పాల్కం వేణు, బోధన్ పట్టణంలోని ఇందూర్ హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఇందూర్, లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్యులు విద్యార్థులను పరీక్షించి టూత్‌పేస్టులు, మందులు పంపిణీ చేశారు.

ఎంఈవోకు సన్మానం




బోధన్: సాలూర కొత్త రెవెన్యూ మండలంగా ఏర్పాటు అనంతరం తొలి ఎంఈవోగా స్థానిక జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం రాజి మంజూష బుధవారం నియామకమై అదనపు బాధ్యతలు స్వీకరించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఎంఈవోను సన్మానించారు. ఉపాధ్యాయులు, సిబ్బందిపాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

నందిపేట్: మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఇద్దరు పేద మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శౌరిబాబు, గోపీనాథ్, నర్సయ్య, బద్దం సాయిరెడ్డి రాజ రెడ్డి, గంగా ప్రసాద్, భూమన్న, వి సురేష్, రాజన్న, జగన్ గౌడ్, కష్టారెడ్డి, మంద మయిపాల్, గంగాధర్, కిరణ్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	మన్యం ధీరుడు (తెలుగు)-1.25, చిక్లెట్స్(తెలుగు)-4.10, ఫైలం పిల్లగా (తెలుగు)-6.50, హైడ్ ఎన్ సీక్ (తెలుగు)-9.40
స్క్రీన్-3	మత్తు వదలరా-2(తెలుగు)-12.15 3.15 6.15 9.15
స్క్రీన్-4	35 : సరిపోదా శనివారం (తెలుగు) - 11.30, 3.05, 6.40, 10.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	35: చిన్నకథ కాదు (తెలుగు)-4.30, మత్తు వదలరా(తెలుగు)- 7.20 10.25
స్క్రీన్-2	సరిపోదా శనివారం (తెలుగు) - 1.30 7.25
స్క్రీన్-3	ట్రాన్స్‌ఫార్మర్స్ (ఇంగ్లీష్ 3డీ) - 11.00, 4.40, 10.35, ప్రేమనగర్ (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫైలం పిలగా(తెలుగు)-1.15, మత్తు వదలరా-2 (తెలుగు) - 4.00, 7.00, 10.00
స్క్రీన్-2	ట్రాన్స్‌ఫార్మర్స్ వన్(3డీ ఇంగ్లీష్) - 11.00, 4.35, యుద్ర (హిందీ) - 1.30, 7.05, స్త్రీ - 2 (హిందీ) - 10.10
స్క్రీన్-3	35 : మత్తువదలరా-2 -1.15, సరిపోదా శనివారం - 4.15 10.30, తుంబడ్ (హిందీ) - 7.50
స్క్రీన్-4	చిక్లెట్స్ (తెలుగు)-9.55, తుంబడ్(హిందీ) - 12.35, యుద్ర(హిందీ)-3.15, ప్రేమాభి షేకం-6.20, ప్రేమనగర్(తెలుగు)-10.10
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తువదలరా-2 (తెలుగు)
నటరాజ్	యుద్ర (హిందీ)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,900	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	69,097		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

పోచారంను కలిసిన నాయకులు

రుద్రూర్: రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా బాధ్యతలు చేపట్టిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని, అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజును కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, నడిపింటి నగేశ్, దువ్వ రవికుమార్, పార్వతి ప్రవీణ్, నాగయ్య, షేక్ మహబూబ్, సుదర్శన్ గౌడ్, రెంజర్ల గంగారాం, చంటి ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

ఆర్మూర్‌టౌన్: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ప్రాథమిక పాఠశాల నవనాథపురం ఆర్మూర్ హెచ్‌ఎం గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు అల్జాపూర్ శ్రీనివాస్, కోటపాటి నర్సింహనాయుడు, కిషన్, పోలేపల్లి సుందర్, హెచ్‌ఎం చలం తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

రుద్రూర్/ రెంజల్: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని బోధన్ సీడీపీవో జానకమ్మ అన్నారు. రుద్రూర్ మండలం సులేమాన్‌నగర్‌లో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ నరేశ్, శ్రీలత, గోపి లక్ష్మి, ఆసియా బేగం, కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని సాటాపూర్‌లో పోషణమాసంపై ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ ప్రమీలారాణి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన

నవీపేట: మండలంలోని నాగేపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రాణాంతక వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైల్డ్ ఫండ్‌ఇండియా లింక్ వర్కర్ వడ్డె రవి, డీఆర్‌పీ సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సైకిల్ బహూకరణ

బాల్కొండ: మండలంలోని సుంకెట్ గ్రామంలో ఏడో తరగతి చదువుతున్న పేద విద్యార్థిని ధనలక్ష్మికి హెచ్‌ఎం పెద్ది సంతోష్‌కుమార్ సైకిల్‌ను బుధవారం బహూకరించారు. ఇంటి నుంచి పాఠశాల రెండు కిలోమీటర్ల దూరం ఉండటం, ప్రతి రోజు పాఠశాలకు నడుచుకుంటు రావడాన్ని గమనించిన హెచ్‌ఎం ధనలక్ష్మికి సైకిల్‌ను అందించారు.

మార్చ్‌పాస్ట్ యూనిఫామ్స్ వితరణ

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన రెయాన్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ గడ్డం మహేందర్ మార్చ్‌పాస్ట్ యూనిఫామ్స్ గురువారం వితరణ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంధ్రయ్య, హెచ్‌ఎం శ్రీనివాస్, ఏపీసీ చైర్మన్ కమల తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా గోలి కరుణజ్యోతి

పెర్కిట్: ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ అంగన్‌వాడీ టీచర్ గోలి కరుణజ్యోతి జిల్లా స్థాయిలో ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ప్రశంసలు అందుకున్నారు. జిల్లా కేంద్రంలో బుధ వారం నిర్వహించిన కార్యక్రమంలో మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ జిల్లా అధికారిణి షేక్ రసూల్ బీ ఈ సందర్భంగా జ్యోతికి ప్రశంస పత్రాన్ని అందజేశారు. సీడీపీవోలు, ఏసీడీపీవోలు, సూపర్‌వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

బోధన్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలని రజక సంఘం నియోజకవర్గ కన్వీనర్ వినోద్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏఎంసీ చైర్‌పర్సన్ అంకు సంధ్యదామోదర్‌లను కలిసి ఐలమ్మ చిత్రపటాలను అందించారు. ప్రతినిధులు రాంచందర్, మురళి, విజయ్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ర్యాలీ

బోధన్: పీడీఎస్‌యూ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తి కావడంతో సంఘం జిల్లా కమిటీ సభ్యులు బుధవారం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. నాయకులు గణేశ్, అనిల్ కుమార్, మల్లేశ్, గంగాధర్, యాదగిరి గౌడ్, మహిపాల్, మౌనిక, అంబిక, కిశోర్, రమేశ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని వినతి

రెంజల్: పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని మండల మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు డిమాండ్ చేశారు. బుధవారం రెంజల్‌లోని ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బందికి వారు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

బోధన్‌టౌన్: పట్టణంలోని 91, 92 పోలింగ్ బూత్‌లలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. మాజీ కౌన్సిలర్ ధర్మపురి, రాజశేఖర్, కార్తిక్ పాల్గొన్నారు.

వర్నిలో మహిళా డిగ్రీ కాలేజీని ప్రారంభించాలి

వర్ని: మండల కేంద్రంలో మహిళా డిగ్రీ కాలేజీని ప్రారంభించి, పేద విద్యార్థులకు విద్యనందించాలని సీపీఎం వర్ని శాఖ మహాసభ డిమాండ్ చేసింది. వర్నిలో బుధవారం మహాసభ సందర్భంగా పార్టీ నాయకురాలు గాయత్రి పార్టీ జెండా ఆవిష్కరించారు. మూడేళ్ల కాలంలో చేసిన పోరాటాలను సమీక్ష చేశారు. ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, నాయకులు సాయిబాబా, శివ, సావిత్రి, నిఖిల్, సాయిలు పాల్గొన్నారు.

సన్మానాలు

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ. 51 వేల విరాళం అందించిన బద్దం నర్సారెడ్డిని స్టేడియం నిర్వాహకులు బుధవారం సన్మానించారు. నిర్వాహకులు గంగాధర్, అంజయ్య, టి సాయన్న, గంగారెడ్డి, నవీన్, ప్రవీణ్, దినేశ్ పాల్గొన్నారు. మెండోరా మండల ఇన్‌చార్జి విద్యాధికారిగా నియామకమైన మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీజీ హెచ్‌ఎం శ్రీనివాస్‌ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డిని మెండోరా మండల కేంద్రంలో పోచంపాడ్, సోన్‌పేట్ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. నాయకులు రమేశ్, ప్రకాశ్, బాబు, నరేందర్ పాల్గొన్నారు.

వేల్పూర్: మండలానికి నూతన ఎంఈవోగా నియమితులైన లక్కోర హైస్కూల్ హెచ్‌ఎం రేణుక, మాజీ ఎంఈవో వనజను వేల్పూర్‌లో పీఆర్టీయూ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బోడ దేవానందం, సీవీ నర్సింహరావు, హరిచరణ్, రమేశ్, గణేశ్, రాజన్న, లత, దత్తప్రసాద్, విజయ్‌కుమార్, శైలజ, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో బదిలైన అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, బదిలీపై వచ్చిన మోహన్‌ను విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులు మార్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. జేఏవోలు సంజీవ్, పోశెట్టి, ప్రకాశ్, హరీశ్, సూపర్‌వైజర్ శ్రావణ్, రీడింగ్ కార్మికులు పాల్గొన్నారు.